Volume VI - Issue II
February 2023

UESI

# విద్యార్థి వెలుగు

తెలంగాణ



**సంపాదకీయం**

# ఛాంపియన్

ఆమె ఒక్క కిడ్నీతో జన్మించినా, తన 17వ ఏట చీలమండలానికి గాయమై సరిగ్గా నయం కాకున్నా భారతదేశ మొట్టమొదటి అథ్లెటిక్స్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేతగా, రెండుసార్లు ఒలింపియన్‌గా గెలుపొందింది. ఇలా ఛాంపియన్‌గా నిలవడానికి తన కెరీర్‌లో ఎన్నో కష్టాలను అధిగమించింది. "ప్రజల సాధారణ అభిప్రాయం ఏమిటంటే నేను పరిపూర్ణ శరీరాన్ని కలిగి ఉన్నానని అనుకొంటారు, కానీ నేను నా రంగంలో అనేక కష్టాలను అధిగమించి అన్ని విజయాలను సాధించాను అన్నది వాస్తవం" అని తాను రిటైర్మెంట్ అయిన చాలా సంవత్సరాల తర్వాత ఒక ఇంటర్వ్యూలో చెప్పింది. ఈ ఛాంపియన్ ఎవరంటే లాంగ్ జంప్ అథ్లెట్ అంజు బాబీ జార్జ్.

"అథ్లెట్" అనగానే శారీరక దారుఢ్యం, అద్భుతమైన ప్రదర్శన, పేరు, ప్రఖ్యాతులు గుర్తొస్తాయి. కాని వాటి వెనుక ఎంతో కఠోర శ్రమ దాగి ఉంటుంది. ప్రాక్టీస్ లేనిదే ఇతరులతో పోటీ పడలేరు. ప్రతి ఈవెంట్ తర్వాత ఎలా చేశారో అంచనా వేసుకొని, తమ బలాలు, బలహీనతలను గుర్తించాలి. ఛాంపియన్‌గా నిలవాలంటే క్రమశిక్షణ, అంకితభావం, కఠోరమైన కృషి, సంకల్పం ఉండాలి. నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి. పరిస్థితులతో సంబంధం లేకుండా సానుకూల దృక్పథాన్ని అలవరచుకోవాలి. కొన్నిసార్లు ప్రాక్టీస్ – ప్లే రెండింటిలోనూ గాయాలు పాలై కెరీర్‌కు, ఈవెంట్‌లకు దూరమైన సందర్భాలు కూడా ఉంటాయి.

జీవితంలో పోటీ పడేందుకు, గురిని చేరడానికి అవసరమయ్యే లక్షణాలను అథ్లెట్లు ద్వారా తెలుసుకోవచ్చని బైబిల్ మనకు బోధిస్తుంది (2 తిమో 2:5, 1 కొరింథీ 9:25). క్రీడాకారులు వలె శారీరకంగా దృఢంగా ఉండడం ప్రాముఖ్యమైనప్పటికీ, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను కూడా బైబిలు మనకు గుర్తుచేస్తుంది. ప్రతి విశ్వాసికి చదువు, ఉద్యోగం, పరిచర్య, దేవునిలో ఎదగడం మొదలైన విషయాల్లో స్పష్టమైన లక్ష్యాలు కలిగి ఉండాలి. లక్ష్యం లేని జీవితం గాలివాటమే. "నీవు అభివృద్ధి చెందడానికి గురి ఏర్పాటు చేసుకోకపోతే, వృద్ధిచెందకుండా ఉండడానికి గురి ఏర్పాటు చేసుకున్నట్లే" అని రాబర్ట్ షుల్లర్ అంటాడు. గురి మన జీవితానికి ప్రేరణను ఇస్తుంది (ఫిలిప్పీ 3:14). గనుక మనం అన్ని విషయాల్లో ఎదగడానికి గురిని ఏర్పాటుచేసుకోవాలి.

గురులు కలిగి ఉండడమే కాదు, వాటిని చేరుకోవడంలో అథ్లెట్‌లా స్వీయ-క్రమశిక్షణ, దృష్టి సారించడం, అంకితభావం కలిగి ఉండాలి. ఇవి భౌతిక, ఆత్మీయ జీవితానికి సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, వాటిని సాధించడానికి, కష్టపడి పనిచేయడానికి దోహదపడతాయి. అంతేకాకుండా, బలాలను లేదా పరిమితులను గుర్తించి లక్ష్యాలను మెరుగుపరచుకోవడంలో, చేరుకోవడంలో సహాయపడతాయి.

"జీవితం ఒక పరుగు పందెం. కేవలం పందెంలో పరిగెత్తడమే కాదు పోటీపడాలి" అని స్టీఫెన్ కోవీ అంటాడు. ఒక అథ్లెట్‌కి ఉండే పోటీతత్వం మనం నేర్చుకోగలిగితే, జీవితంలోని సవాళ్లను ఎదుర్కోవటానికి, విజయవంతంగా వాటి నుంచి బయటకు రావడానికి మనం బాగా సిద్ధంగా ఉంటాం. కాబట్టి, ఏ పనిలోనైనా మన అత్యుత్తమంగా ఉండేందుకు కృషి చేయాలన్నా, మరింత ఎత్తుకు ఎదగాలన్నా అథ్లెట్‌కుండే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి.

అథ్లెట్‌లాగా పోటీ చేయడం, రాణించడం అంత సులభమేమి కాదు, కానీ దేవునితో అది సాధ్యమే. యేసు ప్రభువు ఈ లోకంలో జీవించినప్పుడు, మానవ సామర్థ్యాలతో ఉన్నత స్థాయిలో జీవించాడు. కాబట్టి ఒక అథ్లెట్‌లా పోటీపడడమంటే, కేవలం బహుమతి లేదా కీర్తి కోసం మాత్రమే కాకుండా అన్ని విషయాలలో ఎదగడానికి, అభివృద్ధి చెందడానికి వందశాతం మనవంతు కృషిచేయాలి. దేవుని సహాయాన్ని కోరుకోవాలి. మనకెదురయ్యే సవాళ్ళను దేవుని సహాయంతో ఎదుర్కోవాలి. నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను" అని పౌలు చెప్పినట్లుగా మనం దేవుని యందు నమ్మకం ఉంచడం ద్వారా, నిర్దేశించుకున్న లక్ష్యాలను పరిమితులున్నా సాధించగలం. ఎదురుదెబ్బలు ఎదురైనా పట్టుదలగా సహనాన్ని కోల్పోకుండా ఉంటే దేవుని నిర్ణీత సమయంలో ఛాంపియన్‌గా నిలువగలం.

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume VI - Issue II, Feb 2023
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

ఏది నీ గురి? 4
పరిచర్య విజయ రహస్యం... టీం వర్క్ 8
Perseverance 10
ఆగిపోక సాగిపోవు 12
విలియం వైటింగ్ బోర్డెన్ 14
Back to Basics 18

**EDITORIAL BOARD**

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad
Litt.Dept.Secretary: Mr.T.Nani Babu, Hyderabad
**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

**UESI-TS Account Details**

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

**VV & LITERATURE Account Details**

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 8985482388
Note:This account is only for VV & Literature purchases

**THEMES**

**MARCH: LEAD LIKE JESUS, APRIL: TREASURE**

రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు ప్రతి నెల **10వ తారీఖు లోపల** editorvv2018@gmail.com కు పంపించగలరు.

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. ప్రతి గ్రాడ్యుయేట్, విద్యార్థి, స్టాఫ్ విద్యార్థి వెలుగు మ్యాగజైన్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరుతున్నాం. అలాగే మీ ఇయు, ఇజియఫ్ సభ్యులకు దీన్ని పరిచయం చేస్తారని, ఈ పరిచర్యను ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాం.

2. అడ్రెస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి. సాయి (79933 97630) ను సంప్రదించగలరు.

3. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

### నూతన సబ్‌స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)
**విద్యార్థులకు - రూ. 150/-**
**గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-**

హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)
**విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-**

సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)
**ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-**



# ఏది నీ గురి?

ఒలింపిక్స్‌లో పరుగుపందెం అనగానే 3 సార్లు స్వర్ణం గెలిచిన జమైకా అథ్లెట్ ఉసేన్ సెయింట్ లియోబోల్ట్ మరియు భారతదేశపు పరుగుల రాణిగా పేరొంది అనేక ఉన్నతమైన బహుమానాలను సాధించిన పి.టి.ఉష గుర్తుకువస్తారు. ఒలింపిక్స్ అనగానే ప్రతి క్రైస్తవుని మదిలో స్ఫురించే మొదటి వ్యక్తి ఎరిక్ లిడెల్ . అతను విశ్వాస పరీక్షను నెగ్గి ఆనాటి రేస్‌లో బంగారు పతకాన్ని గెలుచుకొని దేవునిని మహిమపరిచాడు.

క్రైస్తవ జీవితం ఒక పరుగుపందెం లాంటిది. ఓ క్రీడాకారుడు పరుగుపందెంలో గెలవాలని ఖచ్చితమైన గురి కలిగియుండాలి మరియు క్రమశిక్షణ, ధృడచిత్తం, మితమైన ఆహారం, నియమాలకు అనుగుణంగా సాధన, నియమ నిబంధనలకు అనుగుణంగా పరుగెత్తడం, ఎలాంటి పరిస్థితినైన ఓర్చుకోవాలి, యజమానుని సంతోషపెట్టాలి. అయితే విశ్వాస జీవితంలో ఏలాంటి గురి కలిగియుండాలి? ఏది మనకు మాదిరి? గురి కలిగి లేకపోవడానికి కారణాలు ఏమిటి? గురి కలిగి జీవించడం వలన ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఒకసారి గమనించుదాం.

క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొంద వలెనని గురియొద్దకే పరుగెత్తుచున్నాను

(ఫిలిప్పీ 3:14). ఆయన శ్రమలలో పాలివాడు నగుట యెట్టిదో యెరుగు నిమిత్తమును, సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానంగా ఎంచుకొనుచున్నాను. ఇదివరకే నేను గెలిచితిననియైనను, ఇదివరకే సంపూర్ణ సిద్ధి పొందితిననియైనను నేను అనుకొనుట లేదుగాని నేను దేని నిమిత్తము క్రీస్తు యేసు చేత పట్టబడితినో దానిని పట్టుకొనవలెనని పరుగెత్తుచున్నాను. అయితే ఒకటి చేయుచున్నాను, వెనుక ఉన్నవి మరచి ముందు ఉన్నవాటి కొరకై వేగిరపడుచు పౌలు తన గురి యొద్దకు పరుగెత్తుచున్నానని చెప్పడం మానవులకు సాధ్యమా అనిపిస్తుంది? కాని పౌలు జీవితంలో అక్షర సత్యం అయింది.

### యుఇయస్ఐ పరిచర్యలో ఉన్న మన 'గురి' ఏమిటి?

ఒక విశ్వాసి క్రీస్తును అంగీకరించిన బిడ్డగా ఆయనతో సహవాసం, వాక్యాధ్యానం, ప్రార్థన కలిగి నశించేపోయే తోటి విద్యార్థుల కోసం ఎన్ని శ్రమలైన, ఇబ్బందులు ఎదురైనా, ఏమి ఉన్నా లేకపోయినా క్రీస్తు సువార్తను ప్రకటించాలనే ధృడ సంకల్పమే మన గురి.

ఈ లోకంలో విజయం సాధించిన వారిని ప్రభుత్వాలు, ప్రజలు ఎంతో ఉన్నత శిఖరాల్లో కూర్చోబెడితే, సర్వాధికారి అయిన మన దేవుని పని చేస్తున్న నిన్ను నన్ను దేవుడు ఉన్నత స్థానంలో ఉంచడానికి ప్రభువు ఇచ్చిన పని, దేవదూతలకు లేని ఈ భాగ్యం సువార్త ప్రకటించడం. ఇదే మనందరి గురి.

### బైబిలులోని కొంతమంది వ్యక్తులు వారి గురి

#### నోవహు

నోవహు తన జీవితంలో దేవుని చేత నడిపింపబడి అతని హృదయంలో దైవభయంతో నింపబడి దేవుని మాట చొప్పున పని చేయాలనే గురి కలిగియున్నాడు (హెబ్రీ 11:7). తన వద్ద తక్కువ వనరులు కలిగి ఉన్నప్పటికీ తన కుటుంబ సభ్యుల సహకారంతో గొప్ప పని పూర్తిచేశాడు. నిరీక్షణతో విశ్వాసం వలన కలిగే నీతిని పొందుకున్నాడు. తన తరము వారందరిలో నీతిపరుడు, నిందారహితునైయున్నాడు (ఆది 6:9).

#### అబ్రహాము

ధనవంతుడు, తెలివైనవాడు, తన సుఖమైన జీవితాన్ని వదిలి తెలియని ప్రదేశానికి దేవుని పిలుపుకు లోబడి విశ్వాసంతో ప్రయాణమయ్యాడు. దేవుడు తనకు కుమారుని గురించి వాగ్దాన మిచ్చిన దాదాపు 25 సం॥ తరువాత నెరవేర వలసి వచ్చే దాకా కేవలం నిరీక్షణతో ఎదురు చూచాడు. ఎన్నో పరిస్థితులు కలవరపరచిన దేవుని వాగ్దానాన్ని గురిగా ఉంచుకొని విశ్వాసులకు తండ్రిగా మారాడు.

#### యోసేపు

నశించుపోవు సువర్ణం అగ్ని పరీక్షల వలన శుద్ధపరచబడుచున్నట్లు (1 పేతురు 1:7) యోసేపు జీవితం చిన్ననాటి నుండి అన్నల అవమానం, తండ్రి ప్రేమ ఉన్నప్పటికీ అందరి ద్వేషానికి గురయ్యాడు. చిన్ననాటి నుండి సత్యం, న్యాయం, పవిత్రత గురిగా కలిగియున్నాడు. కుటుంబానికి దూరమై రెండుసార్లు అమ్మబడి (ఆది 37:28, 39:1), పరాయి దేశంలో బానిసగా బ్రతికి ఆ దేశాన్ని పరిపాలించడం, తన సొంత ప్రజలను కాపాడుకోవడం, ఐగుప్తు దేశమంతటి మీద ఫరో అతనిని నియమించడం జరిగింది (ఆది 41:41).

విశ్వాస పరుగు పందెంలో పాల్గొని పరుగుని పూర్తి చేసిన వారి గురించి "ఇంత గొప్ప సాక్షి సమూహం మేఘము వలె మనలను ఆవరించి ఉన్నందున" – అనేకమంది విశ్వాస వీరులు వారి విశ్వాసం ద్వారా దేవుని గురి కలిగి సంపూర్ణంగా విధేయత చూపించి పాపాన్ని త్యజించి విశ్వాసం ద్వారా అనేకమైన వాటిని జయించారు, నీతిని జరిగించారు, వాగ్దానాలు పొందారు, సింహాల నోళ్ళు మూశారు, అగ్ని వారిని ఏమి చేయలేదు, ఖడ్గాన్ని తప్పించుకున్నారు, బలహీనులైనప్పటికీ బలపరచబడ్డారని హెబ్రీ పత్రికలో తెలపబడింది. కేవలం దేవునిలో ఉండడం వలన మాత్రమే ఇది జరిగింది.

### గురి కలిగి ఉండలేకపోవడానికి గల కారణాలు

1. ఈ లోకానుసారమైన వారే అంత కఠోర శ్రమ ద్వారా విజయాన్ని పొందుకోవడం కోసం శ్రమపడుతుంటే, మరి 21వ శతాబ్దంలో ఎంతో వ్యతిరేకత ఉన్న మన దేశంలో సువార్త చేయడానికి విద్యార్థులను గెలుచుకోవడానికి మనం అంతగా శ్రమించక పోవడం.

2. దేవునితో సరియైన సహవాసం లేకపోవడం. ముఖ్యంగా, మన బిజీ ప్రపంచంలో కను మరుగవుతుందేమో అనిపిస్తున్న మౌనధ్యాన ఏకాంత ప్రార్థన.
3. నేను బాగానే ఉన్నానని ప్రేక్షక ప్రాత చూపిస్తున్న కొంతమంది విద్యార్థులు మరి యు గ్రాడ్యుయేట్స్ (నా చుట్టూ ఉన్న నా స్నేహితులు, రక్త సంబంధికులు ఎమైతే నాకెంటి అన్న ధోరణి ప్రదర్శించడం).
4. దేవుడు మన అందరికిచ్చిన ఆజ్ఞ పట్ల భారం లేకపోవడం. "కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి" (మత్తయి 28:19).
5. ప్రతి భారమును, సులువుగా చిక్కులపెట్టు ప్రతి పాపమును విడిచి పెట్టలేకపోవడం. అవిశ్వాసం, అవిధేయత, అపవిత్రత, దేవునికిష్టం లేనిది మనలో నుండి దూరం చేసుకోకపోవడం.
6. పరిచర్య విజన్, మిషన్‌ను సరిగా అర్థం చేసుకోకుండా సం॥రాల తరబడి పరిచర్యలో ఉండడం.
7. పరిస్థితులవైపు, ఇతరులవైపు మన బలహీనతల వైపు చూసి భయపడిపోవడం. దేవుడు అనుమతించే ఇబ్బందులు, కష్టాలు, నష్టాలు మన జీవితంలో వచ్చినప్పుడు నాకే ఎందుకు జరుగుతున్నవని విసికిపోవడం.
8. సాతాను విశ్వాసులను సోమరులుగా చేస్తుంది. చెడు తలంపులతో శోధిస్తూ ఏ పని చేయకుండా మాంద్యులుగా అలసిపోయేట్లు మరియు ఆసక్తి లేకుండ చేస్తుంది.

**సువార్త సేవకై గురి కలిగి పరుగెత్తె విశ్వాసి లక్షణాలు**

1. రక్షణ పొందిన మనందరి బాధ్యత మరియు భాగ్యమేమిటంటే దేవుడు ఇచ్చిన ఆజ్ఞను చేత పట్టుకొని సువార్త ప్రకటన చేయాలి (2 తిమోతి 2:5). జెట్టియైన వాడు పోరాడునప్పుడు నియమం ప్రకారం పోరాడకుంటే వానికి కిరీటం దొరకదు. విశ్వాసిగా మన జీవితాల ను మనకిష్టం వచ్చిన రీతిగా జీవిస్తే కిరీటం దొరకదు గాని దేవుని నియమం ప్రకారం జీవిస్తేనే మనకు కిరీటం దొరకుతుంది.
2. "సేవ యాత్రలో కష్టాలు, ఒక సామాన్యమైన వ్యక్తికి అసాధారణమైన పనులు చేయగలిగే శక్తినిస్తాయి" అని సి.యస్.లూయిస్ అన్నారు. "కష్టాల కారణంగా దేవుని నమ్మడం కష్టంగా ఉంటే క్రీస్తు శ్రమల కారణంగా దేవుని నమ్మండి" అని చార్లెస్ స్విండాల్ అన్నారు. దేవుడు మనలను కష్టాలలో ఆదరించి శక్తిని అనుగ్రహిస్తాడు. మన కన్నుల నుండి ప్రతి భాష్పబిందువును తుడిచి వేసి సేవలో మనలను నడిపిస్తాడు.
3. దేవుడు సర్వశక్తిమంతుడు, సర్వభౌమాధికారిగా ఉన్నప్పుడు, ''దేవుని ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగును'' అని వాక్యం సెలవిస్తుంది (రోమా 8:28). 'సమస్తము' అన్న మాటలో శ్రమలు కూడ ఉన్నవని మరవద్దు. ఆయన కొరకు బాధపడే వ్యక్తులను దేవుడు జ్ఞాపకముంచు కుంటాడు.
4. ఈ లోకంలోని ప్రతి విశ్వాసి గురి పరలోక రాజ్యం, అక్కడికి చేరుకొనే లోపు ఇక్కడ పని చేయాలి. 'భళా నమ్మకమైన మంచి దాసుడా' అని మన ప్రభువు చేత చెప్పించుకోవాలంటే సమయమనక, అసమయమనక, శ్రమ, బాధ, హింస, కరువు, వస్త్రహీనత, ఉపద్రవము, ఖడ్గం లాంటి పరిస్థితులు వచ్చిన దేవుని సువార్తని ఆపకూడనంత ధైర్యం కలిగియుండాలి.
5. మన జీవితాలపైన అధికారాన్ని దేవునికి అప్పగించుకొన్నప్పుడు, మనలను తన ఆత్మతో నింపి మనలను నడిపిస్తాడు. దేవుని ఆత్మశక్తితో జీవిస్తూ ఆయన పని చేద్దాం. మన చుట్టు ఉన్న ప్రమాదకర ప్రపంచాన్ని జయించగలిగే విశ్వాసం మనకివ్వడానికి ఏ పాపం లేనివాడు, పరిశుద్ధుడైన యేసుక్రీస్తు నరావతారిగా ఈ లోకానికి వచ్చి మానవాళిని పాపపు బానిసత్వం నుండి విడిపించుటకు మన పాపములకు బదులుగా సిల్వలో బలియై తన అమూల్యమైన రక్తాన్ని కార్చినాడు. చనిపోయి తిరిగి మూడవనాడు లేచాడు. ఈ లోకంలో ఎలాంటి ప్రతికూలమైన పరి

స్థితినైన నీవు నేను ఎదుర్కొని, మనలను ప్రేమించిన యేసుక్రీస్తు ద్వారా విజయాన్ని పొందగలం.

6. క్రీస్తు సువార్తను ప్రకటించడం కోసం పాటుపడిన ఎంతోమంది యోధులు, మిషనరీలు గురించి మనం చదివిన విన్న వారు పడ్డ శ్రమలు, వారు చూపెట్టిన ధైర్యసాహసాలు, వారు చేసిన త్యాగాలు మన కళ్ళు చెమర్చేట్లు చేస్తాయి, ఎంతో ప్రోత్సాహాన్ని ప్రోగుచేస్తాయి, కృతజ్ఞత భావంతో నిండిపోతాయి. మన పరుగు పందెంలో ఎన్నో ప్రతికూల పరిస్థితులు, అపజయాలు ఎదురైనప్పటికీ దేవుని శక్తితో వాటిని జయించిన విశ్వాస వీరులుగా మనముందున్నారు.

7. పౌలు లాగా పరిస్థితి ఎలా ఉన్నా, 'మంచి పోరాటము పోరాడితిని నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసము కాపాడుకుంటిని'. ఇక మీదట నా కొరకు నీతి కిరీటముంచ బడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపంతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును. పౌలు ప్రభువు పనిని సంపూర్ణంగా జరిగించాడు. ఇక తన కోసం ఏ పని మిగల లేదు. ఆవిధంగా మనం అనగలమా?

**ముగింపు**

విద్యార్థులంగా నీకున్న పరిధిలో దేవుడిచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకొని దేవుని కోసం ఉన్నత చదువులు చదవాలి. క్యాంపస్‌లో ఉన్నప్పుడు సువార్త చేయడం చాలా సులువు. దేవుని పని ఏదో భారంగా చేయక ఇష్టంగా దేవునితో సరైన సంబంధం కలిగి కళాశాలలో సువార్త విత్తనాలను నాటుదామా?

గ్రాడ్యుయేట్‌గా లేక స్టాఫ్‌గా దేవుడు నిన్ను పనిచేయమని పంపిన ప్రదేశంలో దేవుని కోసం నమ్మకంగా ఉద్యోగాన్ని లేక పరిచర్యను, కుటుంబాన్ని దేవుని నడిపింపుతో నడుపుతూ భారమైన, అలసిపోయినా విద్యార్థులను తర్ఫీదు చేస్తూ దేవుడిచ్చిన పొలంలో కష్టమైన, నష్టమైన పని చేద్దామా?

గురిలేక నీవు పరుగెత్తకు, సరిగా చూచుకో నీ గమ్యమేదో. మార్గంబుగా క్రీస్తు అరుదెంచెను, పరలోక గమ్యము నిను చేర్చగా అని చెబుదామా? జయశీలుడైన మన ప్రభువు సహాయం చేయును గాక.

– పి.రాణి జగదీష్, పీజీటీ కెమిస్ట్రీ, మిర్యాలగూడ.

********


UESI TELANGANA

# WANTED FIELD STAFF

**Requirements**

1. Born again experience with sound doctrinal convictions.
2. EU background and having definite call for students' ministry.
3. Any secular degree with computer/English language skills.

**Please Note**

1. Salary will be paid according to the approved pay structure.
2. Send your requisition letter to rajesh4christos@gmail.com

- Executive Committee, UESI-TS



# పరిచర్య విజయ రహస్యం...
# టీం వర్క్

క్రికెట్ పుట్టినిల్లు ఇంగ్లాండ్ అయినప్పటికీ మన దేశాన్ని ఎంతో ప్రభావితం చేస్తున్న ఆట. అందుకే అక్కడి కంటే ఇక్కడే క్రికెట్ అభిమానులు ఎక్కువ. ఆటగాళ్లు తమ ఆటతీరు మరియు సంచలన ఇన్నింగ్స్‌తో ఆటపై ఆశక్తి పెంచారు. అయితే ఒక ఆటగాడు ఎన్ని సంచలన ఇన్నింగ్స్ ఆడినా తన జట్టు గెలవకపోతే ఉపయోగముండదు. మరి ఒక జట్టు సహజంగా ఎప్పుడు గెలుస్తుంది? సమతుల్యత, సమిష్టిగా మరియు ఒక గురితో ఆడితే తప్పక గెలుస్తుంది. దీనినే టీమ్ వర్క్ అంటారు. 'టీమ్ వర్క్' అంటే ఉమ్మడి లక్ష్యం కోసం కలిసి పని చేయడం. గనుక దేవుడు మనకిచ్చిన పరిచర్యలో అందరం కలిసి టీమ్ వర్క్‌గా చేస్తే తప్పక గెలుస్తాం, జట్టుగా ఫలిస్తాం.

## టీం వర్క్... ప్రాముఖ్యత

క్రికెట్ టీమ్‌లో ఉన్న 11 మందిలో కొంతమంది పరుగులు చేయాలి. కొందరు బౌలింగ్ చేయాలి. కొందరు ఫీల్డింగ్ మంచిగా చేయాలి. ఇలా సమిష్టిగా రాణిస్తేనే విజయం. నేడు మనం చేస్తున్న పరిచర్యలో ఆ సమిష్టి తత్వాన్ని కోల్పోతున్నాం. సమతుల్యత పోతుంది. కాబట్టి అనుకున్న ఫలితాన్ని పొందలేకపోతున్నాం. దీనికి గల రెండు ప్రధాన కారణాలు. ఒకటి టీమ్ వర్క్ చేయపోవడం, రెండు ఆటగాని వ్యక్తిగత బలహీనత. మన విశ్వాస ప్రయాణంలో ప్రార్థన, వాక్యధ్యానం, సహవాసం ఎంత ప్రాముఖ్యమో, సహవాసంలో ఉన్న వ్యక్తులతో కలసి టీమ్ వర్క్ చేయడం అంతే ప్రాముఖ్యం. అలా ఒక్కొక్కరం ఒక ఆటగానిగా రాణించటానికి మన ఆత్మీయ ప్రయాణంలో మనకు కోచ్ మరియు మెంటర్స్ ఎంతో అవసరం. అదే టీం వర్క్ బలం.

## టీం వర్క్... యేసు క్రీస్తు మాదిరిగా

పౌలు కొరింథీయులకు రాస్తూ, "నేను నాటితిని అపోల్లో నీళ్లు పోసెను. వృద్ధి కలుగజేసింది దేవుడే..." (1 కొరింథీ 3:6) అని టీం వర్క్ ప్రాముఖ్యతను చాలా చక్కగా వివరించారు. అనగా స్వయంగా దేవుడే తన పనిని జరిగించ దానికి ఒక టీమ్‌గా పనిచేస్తాడు. అందుకే యేసు క్రీస్తు వారు ఈ లోకానికి వచ్చి తండ్రి తనకు అప్పజెప్పిన పనిని ఒక్కడే చేయలేదు. 12 మంది శిష్యుల్ని ఏర్పాటు చేసుకొన్నారు. అందులో మరో ముగ్గుర్ని (పేతురు యోహాను, యాకోబు) ఒక సెల్‌గా ఏర్పాటు చేసుకొని చక్కటి మాదిరి పరిచర్యను చేసాడు. వారికి కోచ్‌గా, మెంటార్‌గా ఉండి ప్రార్థన, పరలోకం మరియు పరిచర్య గురించి ఎన్నో సంగతులు నేర్పించాడు. దీనిలో నుంచి పుట్టిందే ప్రస్తుతం మనం అనుసరిస్తున్న 1:3 మైక్రో ప్రేయర్ సెల్. ఇది

ప్రభువు మన ముందు ఉంచిన గొప్ప మాదిరి. నేడు మనలో ఎంత మంది దీనిని అనుసరిస్తున్నాం? యేసుక్రీస్తు తన టీమ్‌లోని ప్రతీ శిష్యుని ఒక్కో ఆటగానిగా తయారు చేయడం వల్లనే వారు ప్రపంచాన్ని తలక్రిందులుగా చేశారు. ఈ మాదిరిని అనుసరిద్దామా?

## టీం వర్క్... ప్రేషిత ఆజ్ఞ నెరవేర్పుకు పునాది

యేసు క్రీస్తును అంగీకరించిన ప్రతీ విశ్వాసి శిష్యునిగా, నాయకునిగా ఎదిగే క్రమంలో తన గురి గమ్యం ఒక్కటే... అదే ఆత్మల సంపాదన. ఇది దేవుడిచ్చిన విశ్వవ్యాప్తమైన దేవుని ప్రేషిత ఆజ్ఞ. "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి..." (మార్కు16:15). ఈ గొప్ప ఆజ్ఞను నెరవేర్చడానికి దేవుడు మనలను ప్రేమించి ఈ విద్యార్థి పరిచర్యను అప్పగించారు. ప్రజలను రక్షించడానికి దేవుడు పౌలు ద్వారా సంఘమును ఎలా స్థాపించాడో, విద్యార్థి లోకాన్ని గెలవడానికి దేవుడు ప్రొ. ఇనాక్ గారి ద్వారా యుఇయస్ఐను స్థాపించాడు. అందులో భాగంగా 'ఇయు', 'ఇజియఫ్' అనే స్థానిక జట్టును ఇచ్చాడు. ఆ జట్టులో ఆటగాళ్లుగా మనలను అనగా... విద్యార్థులను, గ్రాడ్యుయేట్లను, స్టాఫ్‌ను ఉంచాడు. జట్టులో నీ పాత్ర ఎలా ఉంది? జట్టు అవసరానికి తగ్గట్టుగా ఉందా? లేక వ్యక్తిగత అవసరాలకు తగ్గట్టుగా ఉందా? ఒక అథ్లెట్ లాగా పని చేద్దామా? టీమ్ వర్క్ పనిని విభజిస్తుంది మరియు విజయాన్ని రెట్టింపు జేస్తుంది

## టీం వర్క్... బలం మరియు బలహీనత

నేడు ఏ కార్యక్రమం నిర్వహించాలన్న గానీ ఒక టీమ్ అవసరం (కమిటీ). ఆ టీమ్ ఎంత అవసరమో అలాగే ఆ టీమ్‌లోని సభ్యులు అంతే అవసరం. చాలా సార్లు భారంగా ప్రార్థించి నిర్వహించిన అనేక కార్యక్రమాలు సైతం సక్సెస్ కాలేకపోవడానికి కారణం? వారి పాత్రను సమర్థవంతంగా నిర్వహించలేకపోవడం. కారణం? గైడెన్స్ లేకపోవడం. కారణం? వ్యక్తిగతంగా వారికి కోచ్ లేదా మెంటర్ లేకపోవడమే. అందుకే జట్టుకు ఎప్పుడైనా కోచ్ బలం. అథ్లెట్‌కు మెంటార్ బలం.

"క్రికెట్ దేవుడు" గా "సెంచరీల వీరుడు" గా పేరొందిన సచిన్ టెండూల్కర్‌ను బాహ్య ప్రపంచానికి పరిచయం చేసింది తన మెంటర్ అయిన రమాకాంత్ విఠల్ అచేరకర్. అతి చిన్న వయసులోనే గణిత శాస్త్రవేత్తగా పేరొందిన శ్రీనివాస రామానుజన్ గారికి శిక్షణ నిచ్చి, మెంటరింగ్ చేసింది జి.హెచ్.హార్డీ. వారి మెంటార్స్ లేకపోతే నేడు వారి ఉనికి ప్రపంచానికి తెలియకపోయేది. మరి అందరికంటే గొప్ప మెంటారైన క్రీస్తు మనకుండగా మనం ఎందుకు ఫెయిల్ అవుతున్నాం. మెంటరింగ్ విషయంలో మనం సైతం అతీతులం కాదు. మరి సరైన మెంటార్ లేక ఉన్నామేమో, లేక అసలే లేకున్నామేమో ఒకసారి సరి చూసుకొందాం.

## ప్రభువు పరిచర్య చేసే జట్టులో ఉన్న ఆటగానిగా, అథ్లెట్‌గా రాణించడానికి తగు సూచనలు

"జెట్టియైనవాడు పోరాడునప్పుడు నియమం ప్రకారం పోరాడకుంటే వానికి కిరీటం దొరకదు" (2 తిమో 2:5).

- ఎ. నియమం ప్రకారం పోరాడాలి. గనుక సంస్థాగత ఏర్పాటు (ఆర్గనైజేషనల్ సెట్ అప్) గురించి తెలిసుండాలి.
- బి. పోరాడటానికి నిరంతరం అభ్యాసం చేయాలి. గనుక నిరంతరం చేయాల్సిన మౌనధ్యాన సమయం, పిబియస్‌లను నిర్లక్ష్యం చేయకూడదు.
- సి. జట్టు అవసరాన్ని అర్థం చేసుకోవాలి. అంటే స్థానిక పరిచర్య అవసరాన్ని అర్థం చేసుకొని నిత్యం ప్రార్థించాలి.
- డి. తన కోసం గాక జట్టు కోసం ఆడాలి. అలాగే ఆ జట్టు అయిన సహవాసాన్ని కోల్పోకుండా చూసుకోవాలి.
- ఇ. తప్పక ఒక మెంటార్‌ను కలిగియుండాలి. విద్యార్థి అయినా, ఉద్యోగి అయినా లేదా కుటుంబమైన ఇది తప్పనిసరి.

అలా మంచి అథ్లెట్‌గా టీమ్ వర్క్‌ను అభివృద్ధి చేసే ఆటగానిగా, ప్రభువుకు నమ్మకమైన పనివానిగా, అలయక గురియొద్దకే పరుగెత్తుదాం. దేవుడిచ్చే బహుమానాన్ని పొందుకుందాం. ప్రభువిచ్చిన దర్శనాన్ని నెరవేరుద్దాం. అట్టి కృప దేవుడు మనందరికీ దయచేయును గాక. ఆమెన్!

**– డి. రాము,**
**జిల్లా కోఆర్డినేటర్, కరీంనగర్**

VIRTUE



# Perseverance

A believer's life is explained using race as a metaphor. Let's analyse this metaphor to understand it better. What does any race entail?

- A starting point
- The finish line/ending point
- A track to run
- Prize for the winner

Similarly, in Christian life, these four things are: salvation is the starting point; walking with Jesus from day one to the last breath is the track; and death or Jesus' second coming is the endpoint. The crown of life is the prize for the one who has completed the run with perseverance.

Perseverance means to persist or endure in the face of adversity. The journey is long, with many ups and downs, disappointments, distractions, successes, and failures. But the one who has perseverance can run and can win the prize.

## Some examples from the Bible

### Joseph: Perseverance in Pain

Joseph is an example of someone who persevered and got rewarded. He experienced a lot of pain and suffering in his life. But through it all, he stayed true to God and his faith. Joseph was faithful and good to people wherever he was placed.

### The persistent widow: Perseverance in prayer

While running towards our goal, we face many hurdles, disappointments, discouraging conditions, etc. - that can be faced by seeking God's help through prayer.

Jesus speaks about a parable of a widow in Luke 18:1-8. This is an example to show us that persistently pleading with God despite delayed answers, talking with Him, praying, and preserving faith will help us reach a goal.

### Jeremiah: Perseverance in Preaching the Word of God

Jeremiah was chosen by God and was tasked with preaching God's word to the Israelites. He persevered and taught God's word despite all his hardships.

We learn from his life that while running the race of faith, we should share the good news about Jesus with our co-runners and neighbours, despite all our difficulties.

### Paul: Perseverance in keeping the faith

Paul practised exceptional perseverance. He led a life of faith - he preached, trained, earned, and ministered with great perseverance.

One of the most important qualities of a winning athlete is perseverance. A winning athlete is always disciplined; failing to maintain consistent training and diet not only affects performance but also makes the athlete susceptible to injuries. The same is true for a Christian. We cannot expect much progress with an on-and-off regime. Without the habits of persistent prayer, scripture, and moral virtue, the Christian not only stunts his progress but also risks injury (sin). Jesus is the ultimate example of perseverance in the Bible. He lived a sinless life, persevered through agony on the cross, and gave His life for sinners like us. He offered the perfect example of endurance and finished the race of life perfectly. Let us all persevere, looking unto Jesus, the author and perfecter of our race.

**- Dr. Prathima Gnanaraj**

Coordinator, St. Peter's Model School, Hyderabad and graduate in Saidabad zone.

✦✦✦✦✦✦✦✦

UESI TELANGANA

## WANTED OFFICE ADMINISTRATOR

**Requirements**

1. Born-again person and committed to serve the Lord.
2. A graduate and preferably a postgraduate degree from a regular college.
3. Having a definite call for students' ministry and preferably well versed with the UESI ministry (Office and Field).
4. At least 1-2 years of administrative experience.
5. Preferably between the ages of 25 and 40.

**Expectations**

1. Facilitating the State Secretary with all matters of compliance (UESI -TS EC).
2. Willing to travel with State Secretary or alone according to the need.
3. Willing to handle all communications with staff and constituency as needed.
4. Facilitate and support departments and cells.
5. Good at documenting with the Microsoft Office suite (Word, PowerPoint and Excel).
6. Good command of the English language.

**Please Note**

1. The salary will be paid according to the approved pay structure.
2. Send your requisition letter to rajesh4christos@gmail.com before

- Executive Committee, UESI-TS



# ఆగిపోక... సాగిపోవు

చాలా కాలం తర్వాత తీరిక దొరికింది తీరికగా కూర్చొని బైబిలు చదువుకుందామనే ఆశ కల్గింది. అలా ఆశ కల్గడం నాకు చాలా తృప్తిగా అన్పించింది. ఈ మధ్య బైబిలు చదవాలనిపించడం లేదు. ప్రార్థన కూడా ఏదో ఆచారంగా, మొక్కుబడిగా జరుగుతోంది. ఇవన్నీ చేయాలంటే ఏదో అసహనం, బాధ... చుట్టూ ఉన్న సంఘాలు, విశ్వాసులు, సత్యానికి దూరంగా, యాంత్రికంగా క్రైస్తవ్యం, సోషల్ మీడియాలో సేవకులు, పాస్టర్లు మధ్య సవాళ్ళు, విబేధాలు...

ఇవన్నీ చూస్తూ... వింటూ విశ్వాసంలో కొనసాగకుండ, ఎక్కడ వెనుకకు జారిపోతానేమో అని భయం. స్టూడెంట్ పరిచర్యలో ఉన్నప్పుడు నేర్చుకొన్న సత్యాలు, నాలో బలంగా నాటుకోవడం వలననేమో కాబోలు కాస్త విశ్వాసంలో కొన సాగుతూవున్నా.

అన్నీ నెమరు వేసుకుంటూ, నేను రోజూ క్వయిట్ టైం చేసుకొనే స్థలములో కూర్చుని.... దేవా! నీ వాక్యము చదువబోతున్నాను. నీ మాటలు ఉన్నవి ఉన్నట్లు నేను అర్థం చేసుకోవడానికి సాయం చెయ్యి. నీ ఆశ్చర్యమైన సంగతులను నేను తెలుసుకొనునట్లు నాకు కన్నులు తెరువుము. పరిశుద్ధాత్మ దేవుడి సహాయం వలన నేను చక్కగా అవగాహన చేసుకోవడానికి కృపను దయచేయుమని ప్రార్థించి, నా డైలీ పోర్షన్ తిమోతి 2వ పత్రికను ఓపెన్ చేశా.

చదువుతూ ఉంటే ఎంతో ఆసక్తి, ఎంతో ఉత్కంఠ. ఆయన మాటలు ఎక్కడ మిస్సవుతానేమో అని జాగ్రత్తగా సాగుతూ ఉంది నా పఠనం. దేవుని యందు సద్భక్తితో బ్రతకాలని ఉద్దేశించిన వారు హింస పొందుతారు. క్రీస్తుకు, ఆయన సత్యానికి ఆయన నైతిక స్థాయికి కట్టుబడి ఉండి, విశ్వాస విషయంలో రాజీ పడకుండా, సత్యాన్ని త్రోసి వేసి లోకంలోని బలహీనతల్లో ఎక్కడా?

ఎక్కడా కొట్టుకొని పోకుండా, సద్భక్తి అనుసరించడం వలన అనేకుల తృణీకారానికి వారు చేసే అవమానానికి, వెక్కిరింపులకు, వేదనలకు గురయి అనేక అవకాశాలు కోల్పోయి,

శ్రమను అనుభవించడం, దేవుని దృష్టిలో ఎంతో విలువైనది.

''నా నిమిత్తమై జనులు మిమ్మల్ని నిందించి, హింసించి, మీమీద చెడ్డమాటలెల్ల పలుకునప్పుడల్లా మీరు ధన్యులు'' (మత్తయి 5:10). శ్రమపుతున్న కొద్దీ బయటపడే విలువైన ఖనిజాల్లా పరిశుద్ధాత్మ దేవుడు అవగాహన పరుస్తున్నాడు.

"జనులు హితబోధను సహింపక" సంఘ చరిత్రలో హితబోధను ఇష్టపడని వాళ్ళు ఉంటునే ఉన్నారు. అంతం సమీపించే కొద్దీ ఈ పరిస్థితి మరింత విషమిస్తూ ఉంది. ఇలాంటి వారు సత్యానికి చెవినియ్యరు. దైవజనుడిచ్చే సత్య వాక్యోపదేశాన్ని సహించలేరు. నిజసువార్తకు భిన్నమైన బోధనలకు ఎగబడుతారు. తమ స్వార్థపరతకు, లోకవాంఛలకూ సరిపోయే బోధకులను వెతుక్కుంటారు. శారీరకంగా ప్రవర్తిస్తూ కుడా క్రైస్తవులుగా ఉండవచ్చనే బోధను, బోధకులను ఎన్నుకుంటారు.

అయితే దేవునికి నమ్మకంగా ఉండి ఆయన వాక్యానికి లోబడి ఉండే వాళ్ళు నీతి నిమిత్తమైన శ్రమను, హింసనూ పొందుతారు అని పరిశుద్ధాత్ముడు నన్ను హెచ్చరిస్తూ ఉన్నాడు. రక్షణ విషయంలో దేవుని శక్తిని ఒప్పుకొనక, కలగలుపు సువార్త బోధించే వారి నుండి, అలాంటి సంఘాల నుండి వేరయ్యి క్రీస్తుతో సన్నిహిత సంబంధం కలిగి, ఆయన సువార్తను బోధించే సేవకులకు బద్ధులమై పరిచర్యలో పాటు పడాలని పరిశుద్ధాత్ముడు నన్ను ప్రేరేపిస్తున్నట్లు అన్పిస్తూవుంది.

నా కన్నులను చెవులుగా మార్చి చదువుతూ వున్న... కష్టాలు, శ్రమలు, హింసలూ, శోధనలు మధ్య ఎక్కడా పరుగును ఆపకుండా, అటు ఇటూ చూస్తూ తొట్రిల్లకుండా, విశ్వాసంతో ముందుకు సాగుతూ పరుగును తుదముట్టించాలని ఆయన నన్ను కోరుతున్నాడు. నిజమైన యోధుడిలా... అలసిపోని క్రీడాకారునిలా.

ప్రతిరోజూ అభ్యాసం చేస్తూ నైపుణ్యం సాధిస్తూ నిరంతరం జయం కోసం పోరాడే వాడే నిజమైన అథ్లెట్... బీ .. యాన్... గుడ్ అథ్లెట్... అంటూ పరిశుద్ధాత్మ దేవుడు స్పష్టంగా మాట్లాడాడు. సంతోషంగా చదవడం పూర్తి చేసి, ఆయన్ని స్తుతించి ఎంతో నెమ్మది, ప్రశాంతతో అక్కడ నుండి లేచా నా కర్తవ్యాన్ని గుర్తు చేసుకుంటూ.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్

\+\+\+\+\+\+\+\+\+

## హార్ధిక శుభాకాంక్షలు



కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన డిజైన్‌లు, డ్రాయింగ్‌లు అద్భుతంగా చేసినందుకు బ్రదర్ నాగరాజును ఇంజనీర్ ఇన్ చీఫ్ (కాళేశ్వరం ప్రాజెక్ట్) అభినందించి సత్కరించారు. వీరు నాచారం జోన్‌లో గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు.



**జీవితగాథ**

# విలియం వైటింగ్ బోర్డెన్

## మిషనరీగా మారిన మిలియనీర్

**(1887 - 1913)**

విలియమ్ వైటింగ్ బోర్డెన్ అమెరికా దేశానికి చెందిన పరోపకారి (philanthropist), మిలియనీర్ మరియు క్రైస్తవ మిషనరీ. అతను చైనాలోని గాన్సు (Gansu) ప్రావిన్స్‌కు మిషనరీగా వెళ్ళి పరిచర్య చేయాలని ఆశించాడు. కాని అక్కడికి చేరుకునే ముందే తన 25 ఏళ్ల వయస్సులో ఈజిప్టులో మరణించాడు.

### బాల్యము

విలియం బోర్డెన్ 1887 నవంబర్ 1న చికాగోలోని ఇల్లినాయిన్‌లో ఒక సంపన్న కుటుంబంలో జన్మించాడు. అతడు విలియం మరియు మేరీ డెగార్మో వైటింగ్ బోర్డెన్‌ల మూడవ సంతానం. బోర్డెన్ తండ్రి కొలరాడోలో గల సిల్వర్ మైనింగ్ వ్యాపారంలో బాగా ధనాన్ని సంపాదించాడు. బోర్డెన్ తల్లి తన కుమారుడు క్రీస్తు విశ్వాసంలో ఎదుగునట్లు ప్రార్థనా పూర్వకంగా పెంచింది. బోర్డెన్కు జాన్, జాయిన్, నవలా రచయిత మేరీ బోర్డెన్ స్పియర్స్ అనే ముగ్గురు తోబుట్టువులు ఉన్నారు.

చిన్నవయస్సులోనే క్రీస్తుకు తన జీవితాన్ని ఇచ్చాడు బోర్డెన్. 1904లో చికాగో ఉన్నత పాఠశాల నుండి ఉత్తీర్ణుడయ్యాడు. అతడు హైస్కూల్ విద్యను ముగించిన పిమ్మట బహుమతిగా తల్లిదండ్రులు, తమ 16 ఏళ్ల కుమారుడితో ప్రపంచాన్ని చుట్టివచ్చారు. ఆసియా, మధ్యప్రాచ్యం మరియు యూరప్ దేశాలలో ప్రయాణిస్తున్నప్పుడు ప్రపంచంలో అనేక సమస్యలతో బాధపడుతున్న ప్రజల కోసం అతనిలో పెరుగుతున్న భారాన్నిగమనించాడు. వారిలో అనేకులు సువార్తను ఒక్కసారి కూడా వినలేదని తెలుసుకున్నాడు. ఆనాటి ప్రసిద్ధ సువార్తికుడు డాక్టర్ ఆర్.ఎ.టోర్రీ యొక్క ప్రసంగంచే పురికొల్పబడి, పరిశుద్ధాత్మ తనను క్రీస్తు పరిచర్యకు సంపూర్తిగా సమర్పించుకొనమని ప్రేరేపిస్తున్నట్లుగా భావించాడు. చివరగా, బోర్డెన్ తాను "మిషనరీగా ఉండాలనే కోరికను" తన తల్లిదండ్రులకు తెలిపాడు. ఈ విషయాన్ని నమ్మని ఒక స్నేహితుడు "మిషనరీగా తనను తాను విసిరివేసుకున్నాడు బోర్డెన్" అని పలికాడు. ప్రతిస్పందనగా, అతను తన బైబిల్ వెనుక రెండు పదాలను వ్రాసాడు: "నాకై ఏ కోరికలు లేవు" (No reserves).

### యేల్ విశ్వవిద్యాలయంలో విద్యార్థిగా

బోర్డెన్ ఆకర్షణీయమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉండేవాడు. అతడు స్నేహశీలి, మంచి అథ్లెట్ మాత్రమే కాకుండా సరదాగా ఉండటాన్ని ఇష్టపడేవాడు. నాయకత్వ లక్షణాలు అతనికలో

మెండుగా ఉన్నాయి. యేల్‌లో, అతను క్రీడా బృందానికి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. అనేక కళాశాల క్రీడలలో, ముఖ్యంగా కుస్తీ పోటీలలో చురుకుగా ఉండేవాడు. లిబరల్ క్రైస్తవత్వానికి వ్యతిరేకి అయినప్పటికీ, బోర్డెన్ ఆధ్యాత్మిక దృక్పథంతో ఉండేవాడు. తన స్వంత డబ్బుతో అతను న్యూ హెవెన్ రెస్క్యూ మిషన్‌కు నిధులు సమకూర్చాడు మరియు తానే స్వయంగా వాలంటీర్‌గా కూడా పని చేశాడు.

యువ బోర్డెన్ సంపన్నుడైనప్పటికీ, అతను 1905లో యేల్ విశ్వవిద్యాలయం క్యాంపస్‌కు చేరుకుని ఒక నూతన విద్యార్థిలా కనిపించడానికి ప్రయత్నించాడు. అయితే చాలా త్వరగా, బోర్డెన్ సహవిద్యార్థులు అతనిలోని అసాధారణమైన విషయాలను గమనించారు. ఒక స్నేహితుడు ఇలా వ్రాశాడు: "అతడు సంపన్నుడని కాదు గాని ఆధ్యాత్మికంగా మాలో అందరికన్నా చాలా ముందులో ఉన్నాడు. అతను అప్పటికే తన హృదయాన్ని పూర్తిగా క్రీస్తుకు అప్పగించాడు. అతని సహవిద్యార్థులమైన మేము అతనిపై ఆధారపడటం మరియు అతనిని కనుగొనడం నేర్చుకున్నాము. అతనికి పరిశుద్ధత కారణంగానే స్థిరమైన ఉద్దేశ్యం మరియు దృఢమైన బలాన్ని కలిగి ఉన్నాడు."

బోర్డెన్ కళాశాలలో చదివే దినాలలో అతని జీవితం ఒక వ్యక్తిగత పత్రికలా ఉండేది. అతని సహవిద్యార్థులు అతనిలో ఏమి చూస్తున్నారో ఇలా నిర్వచించారు. "మీ స్వనీతికి 'నో' చెప్పండి మరియు యేసుకు 'అవును' అని చెప్పండి." యేల్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ విద్యార్థుల "నిర్దిష్ట ప్రయోజనం" గురించి ఒక కాన్వకేషన్‌లో ప్రసంగించినప్పుడు యేల్‌లో బోర్డెన్‌కు మొదటి నిరాశ ఎదురైంది. ఆ ప్రసంగం తర్వాత, బోర్డెన్ ఇలా వ్రాశాడు: "మన ఉద్దేశ్యం ఏమిటో చెప్పడానికి అతను విస్మరించాడు. మనం పట్టుదల మరియు ప్రలోభాలను ఎదిరించే శక్తిని ఎక్కడ నుండి పొందగలము" యేల్ అధ్యాపకులు మరియు చాలా మంది విద్యార్థి సంఘం నాయకుల విషయమై బోర్డెన్ ఎంతో విలపించేవాడు. నైతిక బలహీనత మరియు పాపంతో నాశనమైన జీవితాలు, శూన్యమైన మానవతావాద తత్వశాస్త్రం యొక్క అంతిమ ఫలితంగా అతను భావించాడు.

1906లో నాష్ విల్లే (Nashville)లో జరిగిన స్టూడెంట్ వాలంటీర్ సమావేశంలో శామ్యూల్ మారినస్ జ్వెమర్, "a man with a map" ముస్లిం ప్రపంచానికి సువార్త అందచేయడానికి ప్రాధాన్యతతో తెరిచిన తలుపులపై చేసిన ప్రసంగం బోర్డెన్ను ఎంతగానో ఆకర్షించింది.

## బైబిల్ స్టడీ గుంపులను నిర్వహించుట

యేల్‌లో అతని మొదటి సెమిస్టర్ సమయంలోబోర్డెన్ క్యాంపస్ జీవితాన్ని మార్చే పనిని ప్రారంభించాడు. అతని స్నేహితుల్లో ఒకరు అది ఎలా ప్రారంభమైందో ఇలా వివరించాడు: "బోర్డెన్ మరియు నేను ఉదయం అల్పాహారానికి ముందు కలిసి ప్రార్థన చేయడం ప్రారంభించాము. మేము కలసిన కొద్దిసేపటికే, మూడవ విద్యార్థి మాతో చేరినప్పుడు క్లుప్తంగా బైబిల్ చదివి తర్వాత ప్రార్థనలో గడిపాము. బోర్డెన్ బైబిల్ స్టడీ నిర్వహించడం సహాయకరంగా ఉంది. అతను మాకు బైబిల్ నుండి బోధించేవాడు. దేవుడు వాగ్దానం చేసిన దాన్ని మాకు చూపించి, ఆపై వాగ్దానాన్ని స్వంతం చేసుకొనేలా ప్రోత్సహించేవాడు." అతని మొదటి సంవత్సరం ముగిసే సమయానికి, 150 మంది నూతన విద్యార్థులు బైబిలు అధ్యయనం మరియు ప్రార్థన కోసం వారానికోసారి హాజరయ్యేవారు. బోర్డెన్ సీనియర్‌గా ఉన్న సమయానికి, యేల్‌లోని 1,300 మంది విద్యార్థులలో వెయ్యి మంది అలాంటి ప్రార్థనా గుంపులలో కలిసేవారు.

బోర్డెన్ క్రమంగాలేని విద్యార్థులను వెతకడం మరియు వారిని రక్షణలోనికి నడిపించడానికి ప్రయత్నించడం తన అలవాటుగా మార్చుకున్నాడు. అతని రెండవ సంవత్సరంలో బైబిల్ అధ్యయన సమూహాలను ఏర్పాటు చేసాడు మరియు 300 లేదా అంతకంటే ఎక్కువ మందిని విభజించి, రక్షించబడిన ప్రతి వ్యక్తి ఒక నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులను కలవడానికి ప్రణాళిక తయారు చేశాడు. తద్వారా వీలైతే అందరినీ చేరుకోవచ్చు అని భావించాడు. 'ఈ వ్యక్తిని ఎవరు తీసుకుంటారు?' అనే కఠినమైన ప్రశ్న

ఎదురైనప్పుడు బోర్డెన్ వెంటనే 'అతన్ని నాకు కేటాయించండి' అని పలికేవాడు.

### ఔట్ రీచ్ పరిచర్య

బోర్డెన్ యొక్క పరిచర్య యేల్ క్యాంపస్‌కు మాత్రమే పరిమితం కాలేదు. అతను వితంతువులు, అనాథలు మరియు వికలాంగుల పట్ల శ్రద్ధ వహించాడు. అతను న్యూ హెవెన్ వీధుల నుండి తాగుబోతులను రక్షించాడు. వారికి పునరావాసం కల్పిస్తూ, అతను యేల్ హోప్ మిషన్‌ను స్థాపించాడు. బోర్డెన్ స్నేహితుల్లో ఒకరు ఇలా వ్రాశాడు, "అతను తరచుగా రాత్రిపూట నగరంలోని దిగువ ప్రాంతాలలో, వీధులలో, చౌకగా ఉండే లాడ్జింగ్ హౌస్‌లలో లేదా ఏదైనా రెస్టారెంట్‌లో కనిపిస్తాడు, అతను ఆకలితో ఉన్న పేద వ్యక్తిని ఆహారం ఇవ్వడం కొరకు తనతో తీసుకువెళ్ళేవాడు. వారిని క్రీస్తు వద్దకు నడిపించడానికి ఎంతో కృషి చేసేవాడు."

1909లో యేల్ నుండి పట్టభద్రుడైన తరువాత, బోర్డెన్ ప్రిన్స్టన్ థియోలాజికల్ సెమినరీలో వేదాంత విద్యను అభ్యసించాడు. ప్రొఫెసర్ చార్లెస్ ఆర్. ఎర్డ్మాన్ బోర్డెన్ కంటే మరే విద్యార్థి తనపై ఎక్కువ వ్యక్తిగత ప్రభావాన్ని చూపలేదని వ్రాశాడు. "ఆయన బోధ ఎంత పరిణతి సాధించిందంటే, మా వయసుల్లో ఎంత తేడా ఉందో నేను మర్చిపోయాను. క్రీస్తుపట్ల ఆయనకున్న సంపూర్ణ భక్తి, ప్రార్థనలో ఆయనకున్న విశ్వాసం నిరంతర ప్రేరణగా ఉండేది." అనతికాలంలోనే బోర్డెన్ ఖ్యాతి ఎంతగానో పెరిగింది, అతను న్యూయార్క్ నగరంలోని నేషనల్ బైబిల్ ఇన్స్టిట్యూట్ బోర్డు సభ్యుడు అయ్యాడు మరియు ఒక సమయంలో కార్యాలయ నిర్వహణ, విద్యార్థి ఆచరణాత్మక శిక్షణ పర్యవేక్షణ, నాలుగు రెస్క్యూ మిషన్ల కార్యకలాపాలతో సహా మొత్తం పరిచర్యను తాత్కాలికంగా బాధ్యత తీసుకున్నాడు. అతను 22 సంవత్సరాల వయస్సులో, మూడీ బైబిల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ అయ్యాడు మరియు నార్త్ అమెరికన్ కౌన్సిల్ ఆఫ్ చైనా ఇన్లాండ్ మిషన్ సభ్యుడుగా కూడా ఉన్నాడు.

### మిషనరీగా బోర్డెన్

వాయువ్య చైనాలోని ఉయ్ఘర్ (Uyghur) ముస్లింలకు మిషనరీగా మారాలన్నది బోర్డెన్ ఉద్దేశం కాని అతను మొదట కైరోలో ఇస్లాం మరియు అరబిక్ అధ్యయనం చేయాలని నిర్ణయించుకున్నాడు, అక్కడకు ఒక సిరియన్ కుటుంబంతో కలిసి ప్రయాణించాడు, తద్వారా అతను వీలైనంత వరకు అరబిక్ మాట్లాడటం, వినడం చేయగలడు. అతను ఖురాన్ శైలిలో వ్రాయబడిన క్రైస్తవ ప్రసంగాలను వీధుల్లో పంపిణీ చేస్తూ సమయం గడిపాడు.

చైనాలోని ముస్లిం ప్రజల మధ్య పరిచర్య చేయాలని తన యొక్క మిషనరీ పిలుపుగా బోర్డెన్ భావించాడు. ఆ లక్ష్యంపై దృష్టి సారిస్తూ, బోర్డెన్ ఎప్పుడూ వెనుదిరగ లేదు. విదేశంలో మిషనరీ సేవ గురించి ఆలోచించమని తన సహ విద్యార్థుల ను కూడా సవాలు చేశాడు. వారిలో ఒకరు అతని గురించి ఇలా అన్నారు "అతను ఖచ్చితంగా నాకు తెలిసిన అత్యంత బలమైన వ్యక్తులలో ఒకడు. అతను కాలేజీలో మా అందరికి ఆదర్శంగా నిలిచాడు. అతని ప్రేరణతో ఆధునిక కాలానికి చెందిన వీరోచిత మిషనరీలు ఎందరో తయారు చేయబడ్డారు."

అతను మిలియనీర్ అయినప్పటికీ తన తండ్రి వ్యాపారం గురించి తెలుసుకోవడానికి మరియు వినోదం కోసం సమయాన్ని వృథా చేయకూడదని గ్రహించాడు. సీనియర్‌గా ఉన్న సమయంలో యేల్‌లో జరిగిన భారీ విద్యార్థి మిషనరీ సదస్సుకు ఆయన అధ్యక్షుడిగా పనిచేశారు.

యేల్ నుండి గ్రాడ్యుయేషన్ తర్వాత, బోర్డెన్ అధిక వేతనంతో వచ్చిన కొన్నిఉద్యోగ ఆఫర్లను తిరస్కరించాడు. అతని చర్యలను అనేకులు విమర్శించారు. బోర్డెన్ తన బైబిల్‌లో మరో రెండు పదాలు రాశాడు : "నా నిర్ణయంలో తిరోగమనం లేదు" (No Returns).

### అనారోగ్యంతో మరణించుట

విలియం బోర్డెన్ న్యూజెర్సీలోని ప్రిన్స్టన్ సెమినరీలో వేదాంత విద్యను ముగించిన తరువాత చైనా దేశానికి పయనమయ్యాడు. అతను చైనా ముస్లింలతో కలిసి పనిచేయాలని ఆశించినందున, అరబిక్ చదవడానికి మొదట ఈజిప్టులో ఆగి పోయాడు.

మార్చి 1913లో అతను మెనింజైటిస్ అనే వ్యాధి

బారిన పడ్డాడు. అది సోకిన మూడు వారాల కన్నా తక్కువ వ్యవధిలో మరణించాడు. అప్పటికి అతని వయస్సు 25 సంవత్సరాలు. ఆ సమయంలో ఆయన తల్లి అమెరికా నుండి లెబనాన్ పర్వతాల్లో విహారయాత్రకు వచ్చింది. బోర్డెన్ ను కైరోలోని అమెరికన్ స్మశానవాటికలో ఖననం చేశారు. మిషనరీ పరిచర్యకు ప్రోత్సహించిన శామ్యూల్ జ్వేమర్ మరియు బోర్డెన్ తల్లి అంత్యక్రియలకు హాజరయ్యారు. అతని సమాధిపై చార్లెస్ ఎర్డ్మాన్ సూచించిన పదాలు చెక్కబడ్డాయి: "క్రీస్తుపై విశ్వాసం తప్ప, అటువంటి జీవితానికి వివరణ లేదు." విశ్వవిద్యాలయంలో మరియు బోర్డెన్ రెండు సంవత్సరాల పాటు సండే స్కూలులో బోధించిన ఒక చిన్న ఆఫ్రికన్ మెథడిస్ట్ చర్చిలో బోర్డెన్ కోసం స్మారక సేవలు నిర్వహించబడ్డాయి. ఇతర సేవలు యేల్ హెూప్ మిషన్, మూడీ చర్చి, న్యూయార్క్ లోని మార్బుల్ కాలేజియేట్ చర్చి, జపాన్, కొరియా, భారతదేశం మరియు దక్షిణాఫ్రికాలో జరిగాయి.

బోర్డెన్ 800,000 డాలర్లను చైనా ఇన్ లాండ్ మిషన్ మరియు ఇతర క్రైస్తవ సంస్థలకు వారసత్వంగా ఇచ్చాడు. చైనా ఇన్ లాండ్ మిషన్ అతని జ్ఞాపకార్థం చైనాలోని లాంఝౌలోని ఆసుపత్రికి బోర్డెన్ మెమోరియల్ అని నామకరణం చేసింది.

విలియం వైటింగ్ బోర్డెన్ మరణవార్త అమెరికా దేశంలో తెలిసినప్పుడు, దాదాపు ప్రతి అమెరికన్ వార్తాపత్రిక ఈ కథనాన్ని ప్రసారం చేసింది. బోర్డెన్ యొక్క అకాల మరణం వ్యర్థమా? దేవుని దృష్టిలో కాదు. అతని మరణానికి ముందు, బోర్డెన్ తన బైబిల్ వెనుక మరో రెండు పదాలను వ్రాసాడు. "నాకు విచారం లేదు" (No Regrets).

**ముగింపు**

విలియమ్ బోర్డెన్ గొప్ప విశ్వాసంతో, మిషనరీగా పరిచర్య చేయాలనే ఉత్సాహంతో మరియు ముస్లిం ప్రపంచం కోసం భారమైన హృదయాన్ని కలిగి ఉన్నాడు, అయినప్పటికీ అతను మిషన్ పొల ములోకి ఎన్నడూ అడుగుపెట్టలేదు. కొందరు అలాంటి యౌవన జీవితాన్ని వృథా చేయడం అని భావిస్తారు, కానీ ఆయన తాను జీవించిన అతి స్వల్పకాలంలోనే దేవుని రాజ్యాన్ని విస్తరించాడు. యేల్ విశ్వవిద్యాలయంలోని వందలాదిమంది విద్యార్థులు ఆయన మాదిరి ద్వారా దేవునిపై విశ్వాసాన్ని పొందారు. న్యూ హెవెన్లోని ఆయన మిషన్ ద్వారా తాగుబోతులు ఆశను పొందారు. ఈనాటికీ కూడా ఆయన కథను విన్నవారు తమ జీవితాన్ని పోగొట్టుకోమని, క్రీస్తులో దానిని కనుగొంటామనే వాగ్దానంతో ప్రోత్సహించబడు తున్నారు, సవాలు చేయబడుతున్నారు. విలియమ్ బోర్డెన్ గొప్ప ప్రాపంచిక వారసత్వంతో జన్మించినప్పటికీ, అతను శాశ్వత వారసత్వం యొక్క వాగ్దానం కోసం జీవించి మరణించాడు.

అత్యంత ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ, తాను చదువుకున్న కళాశాలలో అత్యంత ప్రభావవంతమైన పరిచర్య చేసి, క్రీస్తు పరిచర్య నిమిత్తం తనను తాను సంపూర్తిగా సమర్పించుకున్న విలియం బోర్డెన్ జీవితం, కళాశాల విద్యార్థులకు క్రొత్త ఒరవడితో క్రీస్తును పరిచయం చేయాలనే దీక్షతో ముందుకు కొనసాగుతున్న తెలంగాణ యవ్వన గ్రాడ్యుయేట్లకు మరియు విశ్వాసులైన విద్యార్థులకు స్ఫూర్తి కాగలదని ఆశిస్తున్నాను.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)

– రూత్ వినయ్, ప్రగతినగర్, హైదరాబాద్

++++++++

**జనవరి'23 పజిల్ జవాబులు - జెఫన్యా (1-3 అధ్యాయాలు)**

అడ్డం: 3.మృత్యుపు గుమ్మము 5.యోషీయా 6.ఊడ్చి వేసేదను 7.కూడిరండి 8.గాజా 11.దేవుని యొద్దకు 12.నావంటి పట్టణము 13.దుమ్మువలె 15.ద్రాక్షతోట 17.దీపములు 18.దాచబడుదును 19.అష్కెలోను 21.ఉగ్రతదినము

నిలువు: 1.కూషీ 2.వెదకుడి 3.మనుష్యజాతిని 4.గొప్పనాశనము 9.బాకానాదము 10.దూషణమాటలు 13.దున్నబడును 15.సముద్ర ప్రాంతము 16.ఉపద్రవము 17.దీనులను 20.చెరలో 21.సింహాము

విజేత: మహేశ్వరి, స్టడీ సెంటర్

SPECIAL

# BACK TO BASICS

An unknown author quotes, "The pearl is the queen of gems and the gem of queens." A jewel is a precious stone that adorns the beauty of a person. It is treasured and esteemed. Even the absence of one gem from its place leaves the object losing its glory. UESI has several such pearls that constitute a priceless evangelistic tool in the hands of God to reach the students with the Gospel for the last six decades supporting the church in India and overseas.

The vision, mission, core values, aims, and ethos of UESI have been tested, verified, and lived out by a cloud of great men and women of God within UESI, past and present. Prof. H. Enoch, Dr. Deva Paul, Bro. Joseph Abhishekara Rao, Dr. T. N. Sterret, and so on are a few to note from the past; and Prof. B. Deenabandhu, Bro. Arthur Hope, Bro. James Ratnaraj, Rev. C.S. Dutt, Bro. JSA Julius and so on are a few to recognize from the living. The everlurking threat of 'materialism' could not go near to them, the ever-posing danger of 'comfort and complacency' overpowered them, and the ever-shadowing challenge of "lack of zeal to serve the Lord" never put them down. Contrary to our glorious past, our present ministry is crippled by so many misplaced values. What makes us worry is that these characteristic elements are now found to have been fading, though gradually.

We never tire and retire to teach ourselves to glue to the unique features of our ministry, which the Lord has specially endowed us with and which our predecessors have preciously handed down to us. This paper crisply touches upon such challenges and attempts to blow a trumpet reminding us of the proven pearl-like basics of UESI.

## Away from basics and toward...

### Materialsm

An increasing phenomenon, glaringly on the rise, among the members of our fellowship is the so-called 'Materialism', which is defined as "the preoccupation with material things rather than intellectual or spiritual things." Materialism slowly kills the passion for ministry involvement and makes our priorities topsy-turvy. It's like slow poison and in the end, it only consumes and leaves us as lifeless and faithless believers.

It is not to say that we cannot have material things, but the obsession, craving, and crying for procuring "stuff" is perilously forbidden on the part of a believer We must seek to be content with what we have, and materialism is the exact opposite of that contentment. The Bible tells us that a person's "life is not in the abundance of the things which he possesses" (Luke 12:5) and that we are to "seek first the kingdom of God and His righteousness." (Matthew 6:33).

### Comfort and Complancy

